

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 294 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 21, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగలూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




పగటి వేశగాల్ల కన్నా హీనమైనోళ్లు

మానవత్వం చంపుకోని బ్రతకడం ఒక బ్రతికేనా

పేదలను మోసం చేస్తున్నారు పుట్టగతులులేకుండా పోతారు జాగ్రత్త

వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలో పావులమందం చేసింది లేదు

ఒక్కసారి నమ్మిన పాపానికి ఐదు సంవత్సరాలు అనుభవించాల్సిందే

పాత్రికేయులారా ఎవ్వన్ని పడితే వాన్ని పొగిడి జర్నలిజం పరువు తీయకండి

ఆంధ్ర విద్యను అస్తవ్యస్తం చేస్తున్న కూటమి ప్రభుత్వం

మాట దాటేయడం కూడా మొనగాల్ల లక్షణముల భావిస్తున్నారు

ప్రజలను పాలించే నాయకులే మోసగాళ్ళు ఐతే చేసేదేముంటది

మేధావుల కూటమి అమ్ముడు పోతుంది : డాక్టర్ బరిగెల శివ

# మాట మార్చేటోళ్లు.. మోసగాళ్లు !








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజలకు మాటిచ్చి మోసగించడం మానవత్వం లేనోళ్ళ లక్షణమని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ప్రజాసేవను పెడచెవిన పెట్టడానికి కారణాలు వెతుక్కుంటున్న నాయకులను చూస్తుంటే ప్రజలంతా చిదరించుకుంటున్నారన్నారు. తీవ్రమైన వ్యతిరేకతలో ప్రభుత్వాన్ని నడిపించి మంచి పేరు తెచ్చుకున్న నాయకుల లక్షణాలను నేడు దేశాన్ని పాలిస్తున్న నాయకులకు సరిపోల్చి చూస్తే ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. పైగా సోషల్ మీడియాలో మా నాయకుని గొప్పతనం గూర్చి ఒక్కమాటలో చెప్పండి అంటూ మోసగాళ్లను అందరిని కలర్ఫుల్ బొమ్మలతో పోస్టు చేస్తూ అమాయకులైన ప్రజల్ని 'అల్లాటప్పల చూస్తూ ఆటాడుకుంటున్నారన్నారు. నిజాయితీతో ప్రజలకు సేవ చేసే నాయకుల పైన విమర్శలు వెల్లువెత్తితే వాటన్నిటిని ప్రజలే తిప్పి కొడతారన్నారు. వంచించి మోసగించడంలో రాజకీయ నాయకుల పాత్రే కాకుండా ప్రభుత్వ ఉన్నతాధికారుల పాత్ర దినదినానికి పై స్థాయికి పెరిగిపోతుందన్నారు. ఎవ్వడు చూసిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొవ్వెక్కిన బలుపుతో వ్యక్తిగత స్వలాభాలను ఆశిస్తున్నారే తప్ప అధికారానికి తగ్గ విశ్వాసంతో కూడిన పని

- మిగతా 2లో..

## 23న సీఎం ఏ.రేవంత్ రెడ్డి మేడారం పర్యటన

జై భీమ్ న్యూస్, హైదరాబాద్

మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 23న సీ.ఎం మేడారంలో పర్యటించబోతున్నారు. మేడారం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించి, వారి సూచనల మేరకు, వారి ఆమోదంతో అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయాలని నిర్ణయించారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాను. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని భావిస్తున్నాం. గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచ తప్పకుండా గౌరవించేలా అభివృద్ధి ప్రణాళిక ఉండాలని ఆదేశించాను. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని సీ.ఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎం.పీ బలరాం నాయక్ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## కేయూ అధికారుల అహంకారం

అల్మనాక్ వ్యతిరేకంగా సెలవులు ఇస్తున్నారు

సంవత్సరం పేరు మీద ఎన్నిసార్లు (రినవేషన్) చేయిస్తారు

పద్మాక్షి హాస్టల్లో అడ్డకాడి కూలీల డబ్బులు దొబ్బి తింటున్న నిరంజన్ రెడ్డి

దొంగ బిల్లులతో దోపుడు సొమ్ముకు పాల్పడుతున్నారు

2

నిరంజన్ రెడ్డి అవినీతిలో రిజిస్ట్రార్ డైరెక్టర్లకు వాటా ఉందా ?

మెస్ మూసేస్తే తప్పులేదు కానీ హాస్టల్స్ మూసివేయడమేంది

విద్యాశాఖ మంత్రిని ఇజ్జత్ మానం తీస్తున్న కేయూ అధికారులు



### హెచ్-1బీ వీసా ఫీజును పెంచితే స్పందించకపోవడం వెనుక మర్మమేంటి..?

భారతీయులకు నష్టం జరుగుతున్నా మౌనం ఉంటున్నారెందుకు..?

అమెరికాతో చర్చించి సమస్యను పరిష్కరించడంలో విఫలం

తెలంగాణపై తీవ్ర ప్రభావం...

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2



### ఇందిరమ్మ ఇండ్ల బిల్లు చెల్లింపు విషయములో అధికారులు అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

5



### టవర్ లేకుండానే ఇకపై ఇంటర్నెట్.. ఇస్రో నెక్స్ట్ లాంచ్ టార్గెట్ అదే !

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# మాట మార్చేటోళ్లు మోసగాళ్లు

మొదటి పేజీ తరువాయి

చేయడానికి మనసొప్పక అంది వచ్చిన అవకాశాలను అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేస్తూ మనసు చంపుకొని బ్రతుకుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజలబ్రతుకులు అంధకారమయంగా చీకటి మయంగా మారిపోయి "ఆంధ్ర"జ్యోతుల్లోని క్రోవత్తుల్లా వెలిగి ఆరిపోతున్నాయన్నారు.దేశంలో ఎక్కడలేని దరిద్రం అంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తగలబెడుతూ ఎవరికి తోచిన విధంగా వారు రాష్ట్రాన్ని నాశనం 16 ముక్కలు చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రధాన నేతను డర్టీఎస్ట్ పొలిటీషియన్ అని సంబోధిస్తూ ఎప్పుడో ప్రజల్ని అప్రమత్తం చేసినాడని అయినప్పటికిని బుర్ర తక్కువ తెలివితో ఆలోచించే ప్రజలంతా నమ్మి మోసపోయారన్నారు.చిన్నపిల్లలు పాల కోసం అల్లాడినప్పుడు తల్లి పడే ప్రయాస ఏ విధంగా ఉంటుందో పరిగెత్తుకొని వెళ్లి చంటి పిల్లలను ఏ విధంగా ఆదరిస్తుందో ఆ రీతిగా రాజకీయ నాయకులు ప్రజలకు ఇచ్చిన మాటల కోసం వాటిని నెరవేర్చడానికి పరిగెత్తుకొని వెళ్లి ప్రజలకు సేవ చేయాలని సూచించారు.అలాంటి భావాలు అలాంటి ప్రయాస అలాంటి నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు ప్రస్తుత రాజకీయాల్లో కనీసం చూడగలమా అంటూ పేర్కొన్నారు.అంతా విశ్వాసం తక్కువ తెలివితో మోసాలకు తెగబడుతూ బరితెగిస్తున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కార మార్గాన్ని పట్టించుకోవాల్సిన ప్రధాన నేతలు నా స్థాయికి సంబంధించిన సమస్య కాదంటూ నేను చూడలేనంటూ కిందిస్థాయి అధికారులపై కిందిస్థాయి నాయకులపై నెట్టివేస్తూ తప్పించుకుంటున్నారన్నారు.పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సేవలు కొనసాగాలి గాని పనిగట్టుకొని సమస్యలు సృష్టించి వాటినే పరిష్కారం చేస్తున్నామంటూ రాజకీయాలు చేస్తుండడం ముమ్మాటికి మాట దాటివేసే మోసగాళ్ల తీరును తలపిస్తుందన్నారు. ఆంధ్రాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు దారా దత్తం చేస్తామని తెగ ఎగేసుకొని సంబరపడుతున్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన కేంద్రం అవలంబిస్తున్న విధానాలను బట్టి అనుసరిస్తున్నట్లుగా ఉందన్నారు.మొదట ప్రభుత్వం ఏర్పడగానే దేశంలోనే ప్రధానమైన ఉక్కు కర్మాగార కేంద్రాన్ని(స్టీల్ ప్లాంట్) ను ప్రైవేట్ పరం చేయడానికి ఎంతగానో తాపత్రయపడ్డారన్నారు.25 మంది ఎంపీలు కలిగిన ఆంధ్రప్రదేశ్ కేంద్రం నుండి బలవంతంగా నైనా బెదిరించైనా నిధులు తెచ్చుకొని అభివృద్ధి చేయాల్సింది పోయి కేంద్రం ఏది చెప్తే అది మెదలూపడం అలవాటు చేసుకున్నారన్నారు.మొన్నటికి మొన్న దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికలలో రాజకీయ పార్టీల రాజకీయ నాయకుల రంగులు ఒక్కసారిగా బయటపడి తార్మారైపోయాయన్నారు. ఆత్మవిశ్వాసంతో బతకాల్సిన ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఏ పార్టీలో ఉన్నవారు ఏ పార్టీలో ఉన్న వాళ్లకు ఓట్లేసి బలపరిచారో ఇప్పుడిప్పుడే వెలుగులోనికి వస్తుందన్నారు.పైగా ఒక పార్టీలో కొనసాగుతూ మరో పార్టీకి ఓట్లు వేసి బలపరిచిన నాయకులు మీడియాల ముందు తెగనీతులు మాట్లాడుతున్నారన్నారు.రాజు తప్పు చేస్తే రాజ్యం తప్పు చేసినట్టు కాదు గాని రాజ్యంలోని ప్రతినిధులు తప్పు చేస్తే ముమ్మాటికి అట్టి తప్పును రాజే భరించాల్సి వస్తుందని పూర్వీకులు చెప్పిన రీతిగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు మొద్దుబారిపోయి ప్రభుత్వాలకు తల వంపులు తెస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిండా ముంచేటోళ్లు పనిమంతులమని ప్రచారం చేసుకుంటున్నారన్నారు.ప్రజలను గోసపుచ్చుకోవడంలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మించిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. ప్రభుత్వాల పరిపాలన నాయకుల పనితీరు నాశనం వైపు ఉరకలేయిస్తుందన్నారు.అదే స్థితిలో మేలు రకమైన పనులు చేయడానికి నాయకులకు సరిగా మనసు ఒప్పుకోవడం లేదన్నారు.ప్రభుత్వాల పనితీరు ప్రజలకు వ్యతిరేకంగా ప్రజా ఆగ్రహానికి సమీపంగా నడుస్తుందన్నారు.దేశ పాలనను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రకటనలతో మెప్పులు పొందే దిక్కుమాలిన పనులకు దిగజారుతున్న కేంద్ర మంత్రుల ఒంటెద్దు పోగోడలు తగ్గించుకోవాలన్నారు.అబద్ధాలు ప్రచారం చేసే వారికి ఏ మాత్రం సిగ్గు శరం లేదన్నారు.ఇదేందో గానీ సమాజం నాశనం కావాలని కోరుకునే వాళ్లలో మేధావులే ఎక్కువగా ఉన్నారన్నారు.ఏం బతుకులు రా మీయీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేయడానికి ఎంతకు అమ్ముడుపోయారో ప్రజలకు చెప్పండని గట్టిగా నిలదీశారు.ప్రభుత్వాలు ప్రజలను శాసించడమే పనిగా పెట్టుకున్నారు తప్ప ప్రజలు కోరుకునే సేవను ఏ మాత్రం అందించడం లేదన్నారు.దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సేవలు ప్రజలకు నచ్చే విధంగా చేయడంలో పత్తా కనిపించడం లేదన్నారు.మనుషులను గుర్తుపట్టలేనంతగా మారిపోయిన రాజకీయ నాయకులు ఒళ్ళు బలిసి మాట్లాడుతున్నారన్నారు.అధికారమనే అహంకారం ఎంత కాలం ఉంటుందో తెలియదు గానీ ప్రజా ప్రతినిధుల అహంకారానికి హద్దులు లేకుండా పోతున్నాయన్నారు. పాత్రికేయులారా ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని పొగిడి ఇజ్జత్ పోగొట్టుకోకండి సూచించారు.పైసలు సంపాదించడం కోసం ఎన్ని దిక్కుమాలిన దారులైన వెతుక్కుంటామని మొండికేయడం సిగ్గుకరమన్నారు.మాట తప్పేటోళ్లకు పదవులే ముఖ్యం తప్ప ప్రజాసేవ ఏమాత్రం చాతకాదని తెలిసిపోతుందన్నారు.దేశాన్ని తాగుడుకు డ్రగ్స్ మానభంగాలకు దోపిడి దొంగలకు రేపిస్టులకు మోసగాళ్లకు కేంద్రంగా మలుస్తున్నారన్నారు.రాజకీయాలు నీతిమాలినప్పటికి ప్రజలు నీతి తప్పకపోవడం గర్వించదగ్గ విషయమన్నారు.ఒక్కసారి ప్రజా ప్రతినిధులను నమ్మిన పాపానికి ఐదు సంవత్సరాలు అనుభవించాల్సిందేనన్నారు. నమ్మి మోస మోసపోతున్న ప్రజలను నమ్మించి మోసం చేయడం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య లాగా ప్రవర్తిస్తున్నారన్నారు.మాట తప్పడం మోసం అని తెలిసినప్పటికిని మాయమాటలతో కాలం గడుపుతున్నంత సేపు నిజాయితీ మరుగునపడి నాయకుల బండారం బయటపడుతుందన్నారు. సమాజాన్ని మోసం చేసే నాయకులు ఊహిస్తున్న సత్ఫలితాలు రానున్న కాలములో తారుమారైపోతాయన్నారు.

# కేయూ అధికారుల అహంకారం

**అల్మనాక్ వ్యతిరేకంగా సెలవులు ఇస్తున్నారు**
**సంవత్సరం పేరు మీద ఎన్నిసార్లు (రినవేషన్) చేయిస్తారు**
**పద్మాక్షి హాస్టల్లో అడ్డకాడి కూలీల డబ్బులు దొబ్బి తింటున్న నిరంజన్ రెడ్డి**
**దొంగ బిల్లులతో దోపుడు సొమ్ముకు పాల్పడుతున్నారు**
**నిరంజన్ రెడ్డి అవినీతిలో రిజిస్ట్రార్ డైరెక్టర్లకు వాటా ఉందా ?**
**మెస్ మూసేస్తే తప్పులేదు కానీ హాస్టల్స్ మూసివేయడమేంది**
**విద్యాశాఖ మంత్రిని ఇజ్జత్ మానం తీస్తున్న కేయూ అధికారులు**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-

కేయూ హాస్టల్స్లో అవినీతి సొమ్మును సంపాదించుకోవడం కోసం హాస్టల్స్ మూసివేస్తున్నట్లుగా విద్యార్థులు బోరుణ విలపిస్తున్నారు.హాస్టల్స్ మరమ్మత్తులు చేస్తున్నామంటూ సుమారు 16రోజులు సెలవులు ప్రకటించడం తెలంగాణ విశ్వవిద్యాలయంలో కేయూపాలకులది నియంతల పోకడ పరిపాలనను తలపిస్తుందని విద్యార్థులు బాధపడుతున్నారు.మొన్నటికి మొన్న రాఖీ పండుగ సందర్భంగా వారం రోజుల సెలవులు కేటాయించగా నేడు దసరా పండుగ సందర్భంగా అని 16 రోజులు సెలవులు కేటాయిస్తూ పాఠాలు చెప్పకుండా పరిపాలన లేకుండా కేయూ నడపకుండా లక్షల రూపాయలలో జీతాలు దొబ్బి తింటూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని విద్యార్థులు ఆగ్రహిస్తున్నారు.ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగ నియామక ప్రక్రియల కొరకు కేయూ లైబ్రరీని ఉపయోగించుకొని చదువుకోవాల్సిన విద్యార్థులను హాస్టల్ డైరెక్టర్ ఎల్ పి రాజకుమార్,రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఒక రకంగా చెప్పాలంటే మెడలు పట్టి బయటకు నెట్టేసే విధంగా జులుంను ప్రదర్శిస్తున్నారని విద్యార్థులు బాధపడుతున్నారు.హాస్టల్స్ నిర్వహిస్తున్న ఆదాయపు సొమ్ము లెక్కల విషయంపై అడ్డ కాడి కూలీల సొమ్మును దొబ్బి తింటున్న నిరంజన్ రెడ్డిని పెంచి పోషిస్తున్న హాస్టల్ డైరెక్టర్ ఎల్ బి రాజకుమార్ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం బహిరంగ చర్చకు రావాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.ఆడపిల్లల జీవితాలతో చెలగాటలాడుతున్న బ్రోకర్ గాళ్లను వెనకేసుకొస్తున్న హాస్టల్ డైరెక్టర్ రిజి స్ట్రార్లు తక్షణం పదవుల్లోకి వెళ్లి తప్పుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.అన్ని విభాగాల అధిపతులు సెలవులకు అంగీకారం తెలిపామని పరిపాలన భవనం ముందు విద్యార్థులను తీవ్రమైన బెదిరింపులకు పాల్పడుతూ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న అధికారులకు నెల మొత్తం పాఠాలు చెప్పకుండా జీతాలు తీసుకోవద్దనే సిగ్గు శరం మానం సోయి లేకపోవడం విడ్డూరంగా ఉందని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి పరువును నిలువునా బజారుకీడుస్తున్న కేయూ అధికారులు ఉన్నత స్థాయిలో మొద్దుబారిపోయి అవినీతి రాజ్యాన్ని స్థాపిస్తున్నారని విద్యార్థులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.హాస్టల్స్ మరమ్మత్తులు చేయిస్తున్నామని దొంక తిరుగుడు మాటలు మాట్లాడుతున్న హాస్టల్ డైరెక్టర్ కేయూ అధికారులు హాస్టల్స్ మరమ్మతుకు సంబంధించిన పనుల లిస్టును ఎస్టిమేషన్ బడ్జెట్ను అనుమతుల పత్రాలను కేటాయించిన సొమ్మును ఈసీలో అనుమతులు పొందకుండా నోటికొచ్చిన అబద్ధాలు ఆడుతూ విద్యార్థులపై ఊకదంపుడు బెదిరింపులకు పాల్పడుతున్నారని దాని ఫలితంగా విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయాలను కలిగించే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.ఇకనైనా బట్టేబాజుగాళ్ల మాటలు వినకుండా ఒంటెద్దు పోగోడలకు పోకుండా విద్యార్థుల పక్షాన నిలిచి సహాయ పడాలని కోరారు.విశ్వవిద్యాలయ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈసీ అనుమతులు లేకుండా స్టేట్ ఆడిట్ అప్రూవల్స్ లేకుండా ప్రిన్సిపల్ కార్యాలయం వివరణ లేకుండా రిజిస్ట్రార్ కార్యాలయం నుండి హాస్టల్ ఆఫీసుకు కోట్ల రూపాయల డబ్బులు నేరుగా తర్జుమా చేస్తూ అడ్వాన్స్ ల రూపంలో దినసరి కూలి ఉద్యోగి నిరంజన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని కేయూ అధికారులు విపరీతమైన అవినీతి సొమ్మును సంపాదిస్తున్నారని విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.అధికారుల తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.విద్యార్థులకు వ్యతిరేకమైన కార్యకలాపాలు చేపడుతుండడం అధికారులకు అలవాటుగా మారిపోయిందని ముఖ్యంగా హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం విద్యార్థులను బెదిరించుకుంటూ విద్యార్థులకు తీవ్రమైన వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్నారని తీవ్రంగా మందలించారు.ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్ హాస్టల్స్ మరమ్మత్తులకు సంబంధించిన పనుల వివరాలను పైసల వివరాలను నోటీస్ బోర్డ్ లో పొందుపరిచి విద్యార్థులకు సమాధానం చెప్పాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.కేయూ అధికారులరా మేము చెల్లించే ఫీజులతో జీతాలు తీసుకుంటూ మాపై పెత్తనం చేస్తూ అక్రమంగా కేసులు పెడుతూ దాడులు చేయిస్తూ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ అన్ని విభాగాల విద్యార్థులు తీవ్రంగా హెచ్చరించారు.ఇకనైనా అడ్డగోలు నిర్ణయాలు అక్రమమైన పనులు అవినీతికి ఉరకలేసే నీతిమాలిన క్రియలను మానుకొని విద్యార్థుల పక్షాన నిలిచి పనికి తగ్గ జీతాలు తీసుకొని పనిచేయగల మనుషుల మని నిరూపించుకోండంటూ ఏక ఖంటంతో తెలిపారు.

## కేయూలో బిల్లుల లొల్లి..... అతి త్వరలో....

# ఎపిలో పలువురు ఐఎస్‌ల బదిలీ

అమరావతి,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లను ప్రభుత్వం చేపట్టింది. కృష్ణా జిల్లా జేసీగా మల్లారపు నవీన్, నెల్లూరు జిల్లా జేసీగా మొగిలి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఏపీజెన్‌కో ఎండీగా ఎస్.నాగలక్ష్మి, స్టాంపులు, రిజిస్ట్రేష్రన్లశాఖ ఐజీగా అంబేద్కర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జ్‌శాఖ డైరెక్టర్‌గా చామకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పట్టణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్‌గా అమిలినేని భార్గవ్ తేజ, రాష్ట్ర ఖాదీ బోర్డు సీఈవోగా కట్టా సింహాచలం, రీహాబిలిటేషన్, రీసెటిల్‌మెంట్ డైరెక్టర్‌గా పి.ప్రశాంతి, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా ఎ.మల్లికార్జున నియమితులయ్యారు. ప్రస్తుతం పోస్టింగ్‌లు పొందిన అధికారుల స్థానంలో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న వారి నియామకాలకు సంబంధించి విడిగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు.

### టవర్ లేకుండానే ఇకపై ఇంటర్నెట్..

## ఇస్రో నెక్స్ట్ లాంచ్ టార్గెట్ అదే !

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

మీరు కొండల్లో ఉన్న లోయల్లో ఉన్న మీ మొబైల్ ఫోన్ ఇక పని చేస్తుంది. సిగ్నల్స్ లేవు అనే బెడద అసలే ఉండదు. మీ ఇంటర్నెట్ హై స్పీడ్‌తో పరుగెడుతుంది. ఏదో ఓ నెట్‌వర్క్ కంపెనీకి యాడ్ కాదు, వచ్చే నెలలో శ్రీహరికోట నుంచి ఓ రాకెట్ ప్రయోగం ద్వారా ఇదంతా జరగనుంది. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన LVM-4 రాకెట్ ద్వారా అమెరికాలో తయారైన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమవుతోంది. శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్ నుండి అక్టోబర్ నెల రెండవ వారంలో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రో శాస్త్రవేత్తలతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన సీఎంఎస్ 02 కమ్యూనికేషన్ ఉపగ్రహంను ఎల్‌వీఎం-3ఎం మార్క్-5 రాకెట్ ద్వారా ఈ సీఎంఎస్-02 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రెడీ అవుతున్నారు. ఎల్‌వీఎం-3ఎం మార్క్-5ను వచ్చేనెల రెండో వారంలో ఈ ప్రయోగం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. షార్ లో రాకెట్ అనుసంధానం పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రయోగం ద్వారా 6,500 కిలోల బరువైన బ్లాక్-2 బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. ఈ నెలాఖరులోగా ఉప గ్రహం భారత్‌కు చేరుకోనుంది. ఈ ప్రయోగం ద్వారా స్మార్ట్ ఫోన్ కు ప్రత్యక్ష అనుసంధానం సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ వినియోగదారులు భూమిపై ఉండే టవర్ల మీద ఆధార పడకుండా నేరుగా కాల్స్ చేసుకోవడానికి.. బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సీఎంఎస్-02 ఉపగ్రహం ద్వారా భారత దేశంలోని మారుమూల ప్రాంతాలకు.. కొండల్లో, కొనల్లో, దట్టమైన అడవి ప్రాంతాల్లో కూడా సరికొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఈ సీఎంఎస్ ఉపగ్రహం దోహదపడుతుంది. ఇప్పటికే కమ్యూనికేషన్ రంగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుండి ఎన్నో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను నింగికి పంపి ఘన విజయం సాధించారు. అయితే ఈ ప్రయోగం కమ్యూనికేషన్ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశలో ఇస్రో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. సీఎంఎస్-02 ఉపగ్రహాన్ని అక్టోబర్ 15వ తారీకు నుండి 19వ తారీఖు లోపల ఈ %బాఎవీ-03-వీ%5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఈ రాకెట్ అనుసంధాన పనులను షార్ లోని వెహికిల్ అసెంబ్లింగ్ భవనంలో ముమ్మరంగా చేశారు. ఈ రాకెట్ ప్రయోగం గనుక విజయవంతం అయితే భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. అయితే ఈ ఎల్‌వీఎం-3ఎం మార్క్-5 రాకెట్ ప్రయోగాన్ని అక్టోబర్ మాసంలో ఏ రోజున ప్రయోగించే తేదీని ఇస్రో శాస్త్రవేత్తలు ఖరారు చేయాల్సి ఉంది..!

## హెచ్-1బీ వీసా ఫీజును పెంచితే స్పందించకపోవడం వెనుక మర్మమేంటి..?

**భారతీయులకు నష్టం జరుగుతున్నా మౌనం ఉంటున్నారెందుకు..?**
**అమెరికాతో చర్చించి సమస్యను పరిష్కరించడంలో విఫలం**
**తెలంగాణపై తీవ్ర ప్రభావం... కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున లేఖ**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ జై భీమ్ న్యూస్:

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని మోదీకే బాగా తెలుసని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హెచ్-1బీ వీసా రుసుంను ఏటా లక్ష డాలర్లకు పెంచితే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుంది...? దీని వెనుకున్న మర్మమేంటి...? అని శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన ప్రశ్నించారు. హెచ్ %-% 1బీ.వీసా పొందేవారిలో సుమారు 72 నుంచి 73 శాతం మంది భారతీయులేనని, ఈ ప్రభావం భారత్ పైనే అధికం ఉంటుందని వివరించారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ కు రికార్డు స్థాయిలో 135.46 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ వచ్చాయి. ఇందులో అమెరికా వాటా 27.7 శాతం. ట్రంప్ తాజా నిర్ణయంతో మనకొచ్చే రెమిటెన్స్ తగ్గిపోతాయి. ఆ ప్రభావం మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై పడుతుంది. ఈ విషయం తెలిసినా ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం చొరవ చూపలేదు. కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్- 1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ విఫలమయ్యింది' అని విమర్శించారు. 'భారత్ కు నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారు. ఇప్పుడేమో హెచ్ -1బీ వీసా ఫీజును పెంచారు. మన ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నా ప్రధాని మోదీ మాత్రం స్పందించడం లేదు. పైగా... ఇది మన మంచికే అంటూ వ్యాఖ్యానించడం దురదృష్టకరం' అని అన్నారు. 'ఇప్పటికైనా ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి మేల్కొని సమస్య పరిష్కారానికి నేరుగా అమెరికాతో చర్చించాలి. కనీసం ఇప్పటికే అక్కడున్న హెచ్ -1బీ వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి సారించాలి. భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి' అని కోరారు. 'భారతదేశానికొచ్చే మొత్తం రెమిటెన్స్ లో తెలంగాణ దేశంలో 8.1 శాతం వాటాతో నాలుగో స్థానంలో ఉంది. ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో మనది ఒకటి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రం దృష్టికి తీసుకెళ్తూ... ప్రత్యేకంగా లేఖ రాస్తాం' అని వివరించారు. 'రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదు. రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం. కానీ... కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుంది. ఏ విషయంలోనూ తెలంగాణను రాష్ట్రంగా పరిగణించడం లేదు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని వాపోయారు.

# సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

బాపట్ల,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్) :

బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగింది. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు- కాజేసిన ఘటన కలకలం రేపింది. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు- పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు- ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు.

# కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**విద్యార్థులు సామాజిక అంశాలపై పట్టు సాధించాలి**
**కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా మహమ్మాదాబాద్ మండలంలో శనివారం రోజున బీజేపీ మండల నాయకులు సేవ దివాన్ 2025 కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బీజేపీ జిల్లా నాయకులు కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీ పరీక్షలతో పాటు వివిధ సామాజిక, దేశభద్రత అభివృద్ధి పై అవగాహనా కలిగి ఉండాలి. ఉన్నత ఉద్యోగాలు పొంది మన తల్లిదండ్రులకు, గురువులకు గ్రామానికి ఆదర్శంగా ఉండేలా కష్టపడి చదవాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటిల్లో పాల్గొన్న విద్యార్థులకు కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ఆర్థిక సహాయం చేశారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇలాంటి పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ, ప్రధాన కార్యదర్శి నవీన్, బీజేవైఎం అధ్యక్షులు హరి ప్రసాద్, వి హెచ్ పీ నాయకులు కోమిరే దస్తయ్య, శివకుమార్, మధు, ఆంజనేయులు, వినయ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**జై భీమ్ న్యూస్ వరంగల్**



బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతం నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్, ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీ.పీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని. అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యం పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె. శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి. కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్.ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పనా, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ, స్కోప్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్-9 పోలీస్ డివిజన్ ఇంచార్జి ఏసీపీ రాజన్ బాబు, రవికుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య లు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్. ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## కే.యూలో గెజిటెడ్ ఉద్యోగుల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వాలని రిజిస్ట్రార్‌కు వినతి పత్రం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ గేజేటేడ్ ఉద్యోగ సంఘ పదవి కాలం పూర్తీ కావటం తో ప్రస్తుత సంఘం నూతన సంఘం ఎన్నుకోవటానికి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కు వినతి పత్రం అందచేసినట్టు అ సంఘ బాధ్యులు డాక్టర్ ఎస్. సుజాత, డాక్టర్ హబీబుద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు, దీనికి సంబందించిన వినతి పత్రాన్ని రిజిస్ట్రార్ కు సమర్పించారు, ఈ కార్యక్రమం లో ఎల్. రాము, కే. శ్రీలత తదితరాలు పాల్గొన్నారు.

# హనుమకొండ తెలంగాణ ఆర్టిసి బస్టాండులలో పని చేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలి





**దళిత మహిళా కార్మికులను దుర్భాషలాడిన వారిపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేయాలి**
**తొలగించిన కార్మికురాలు శనిగరపు పూర్ణను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**
**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్), జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ ఆర్టీసీ బస్టాండులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల పట్ల వివక్షత చూపుతున్న బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కె.వి.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఈరోజు కె.వి.పి.ఎస్ జిల్లా అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ హన్మకొండలోని ఆర్టీసీ బస్టాండులలో ఎక్కువగా దళిత మహిళలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారని, చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషించుకొనుట కొరకు విధి లేని పరిస్థితుల్లో ఈ పనులు చేస్తున్నారని, అయినా సంబంధిత అధికారులు నిత్యం వారిని వేధింపులకు గురి చేస్తూ అనేక అవమానాల పాలు చేస్తున్నారని దీన్ని అరికట్టాలన్నారు. గత 15 రోజుల క్రితం శనిగరపు పూర్ణ భర్త: యాదగిరి (లేట్), వయస్సు 45 సంవత్సరాలు, కులం ఎస్సీ, (మాదిగ) హనుమకొండ వన్ డిపోలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న దళిత మహిళను అనారోగ్యంతో పర్మిషన్ తీసుకుని పనికి రాకుండా ఉంటే నువ్వు పనికి రావడం లేదని, సరిగా పనిచేస్త లేవనే కారణంతో అనేక విధాలుగా దుర్భాషలాడుతూ నిన్ను పనిలో నుండి తీసివేశామని ఇక రావలసిన అవసరం లేదని ఆ కార్మికురాలిని మానసికంగా మరింత కుంగిపోయేలా చేసిన అధికారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని,కార్మికులకు పని భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, గత 20 సంవత్సరాలుగా బస్టాండ్ వన్, టు డిపోలలో పనిచేస్తున్న కార్మికులకి కాంట్రాక్టర్లు పీఎఫ్, ఈ.ఎస్.ఐ విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న విషయం నిరంతరం కొనసాగుతూనే ఉన్నది ఈ యొక్క పరిష్కారం కోసం కచ్చితంగా ప్రయత్నం చేయాలని, కొంతమంది పైరవీల పేరుతో పనిలోఉన్న కార్మికురాలుని తీసివేసి వేరే వారిని పనిలో పెడుతున్న పరిస్థితులు కూడా కొనసాగుతున్నాయి. అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో అనేక కష్టాలకోర్చి శ్రమ చేసిన కార్మికులను తీసివేసి కొత్తగా ప్రజా ప్రతినిధులు పంపిస్తున్న వారిని పెట్టుకునే వీలు కలిగేలా పాత కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి గురి చేస్తున్నారని, రాజకీయ నాయకుల నిప్పు పొందేందుకు సంబంధిత అధికారులు ఆరాటపడుతున్నారని, అలాంటి అధికారులపై వెంటనే తమ చర్యలు తీసుకుని కార్మికుల వేధింపులను నిలిపివేసి, పనిలో నుండి తొలగించిన శనిగరపు పూర్ణను విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. లేనిచో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాధితులపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసి, కార్మికురాలిని పనిలో తీసుకునేంతవరకు, కార్మికుల కనీస హక్కుల కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇదే విషయంపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళితే వారు అందుబాటులో లేరని అందుకే ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో కే.బి.పీ.ఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, జిల్లా నాయకులు ఐత మారుతి, ఒంటెల పాపయ్య, జంపాల రమేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసిందే బిఆర్ఎస్ మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ఈ రోజు సుద్దపూసల లాగా నీతులు మాట్లాడుతున్నారు**
**ఆనాడు బి.ఆర్.ఎస్ లో చేరిన ఎమ్మెల్యే ఎందుకు రాజీనామా చేయలేదో కేసీఆర్ చెప్పాలి**
**స్థాయిని మరచి సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు**
**ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతాయి వాటిని నేను పట్టించుకోను**
**ఎవరెంత రెచ్చగొట్టినా నేను రెచ్చిపోను**
**నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే**
**21 నెలలలో 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా**
**రానున్న 3ఏళ్లలో మరో 2వెల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా**

**జై భీమ్ న్యూస్ జనగాం**

నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ అభివృద్దే ఏకైక సంకల్పంగా పని చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి సంబందించిన 13 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 13 లక్షల 01 వేయి 508రూపాయల విలువగల చెక్కులను 19 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 5 లక్షల 77 వేల విలువగల చెక్కులను అలాగే ధర్మసాగర్ మండలానికి సంబందించిన 21 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 21 లక్షల 02 వేయి 446 రూపాయల విలువగల చెక్కులను మరియు 41మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12లక్షల 38వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని, ఎమ్మెల్యే గా ఎన్నికైన 21 నెలలోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకురాగాలిగాను అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మాత్రమే సాధ్యం అయిందని తెలిపారు. అధికారంలో ఉన్ననాడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా ఈ రోజు పాదయాత్రలు సిగ్గుచేటని విమర్శించారు. ఏ కాలువ ఎటు పోతుందో కూడా తెలియని వ్యక్తి కాలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. వచ్చినమా, తిన్నామా, తగినమా, ఎగిరినామా అనేది తప్ప ఏ గ్రామానికి ఎం కావాలి, ఎం చేయాలె అని ఆలోచన చేసినా పాపాన పోలేదని ఏద్దేవా చేశారు. రోడ్డు వెంట ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతాయాని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. సభ్యత, సంస్కారం లేకుండా అడుగుగడుగునా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరెంత రెచ్చగొట్టిన రెచ్చిపోనని, వాళ్ళ స్థాయికి నేను దిగజారానని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిందే బిఆర్ఎస్ అని ఆరోపించారు. నన్ను రాజీనామా చేయమనే హక్కు బి.ఆర్.ఎస్ కు లేదని, ఆనాడు బి.ఆర్.ఎస్ లో చేరిన 36మంది ఎమ్మెల్యేలు ఎందుకు రాజీనామా చేయలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా నేను ఎందుకు రాజీనామా చేయాలి, రాజీనామా చేయడం వల్ల దేనికి ఉపయోగమని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. 21నెలలోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026 కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో నీరుపేద ప్రజల కష్ట సుఖలలో పలుపంచుకుంటూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసి దరఖాస్తు చేసుకున్న 3 నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి, పేద ప్రజలకు సన్న బియ్యంతో కడుపు నిండుతోంది. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ జరిగింది. రైతు భరోసా అందుతోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గ్రామ గ్రామాన సి.సి రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గండి రామారం లిఫ్ట్ 1 పనులను 31 డిసెంబర్ 2025 నాటికీ పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు రెండవ పంటకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడివో, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి - డివిబి స్వామి

**ఒంగోలు,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్) :**

పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం, ప్రతి కుటుంబ సాధికారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్. అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్.అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్.వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్. అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎం.పి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా




చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్.అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## కే.యూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య

**విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎం.పీ మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కులం, మతం, బీద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆడపిల్లల మనసుకు దగ్గరగా ఉండే పండగ బతుకమ్మ అని ఈ రోజు కళాశాలలో విద్యార్థునులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎం.పీ వెల్లడించారు. విద్యార్థులు కన్న కలలు, సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళితే అది మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మన ఓరుగల్లు మహిళల ధైర్య సాహసాలకు తెగువకు నిలయమని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క - సారక్క, చాకలి ఐలమ్మల వారసులుగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అప్పుడే విజయం వారి సొంతం అవుతుందని అన్నారు. మన వరంగల్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో మహిళలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. మీ భవిష్యత్ మీ చేతిల్లోనే ఉందని, కృషి పట్టుదలతో చదివి మీ కుటుంబానికి, సమాజానికి దేశానికి గర్వకరణం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచంద్రం, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటను పరిశీలించిన ఎమ్మార్వో వీరబాయి

**చౌటుప్పల్, జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం పరిధిలో గల దేవలమ్మ చెరువును శనివారం రోజు చౌటుప్పల్ ఎమ్మార్వో మీరాబాయి పరిశీలించారు. అదేవిధంగా పెద్దవాగు బ్రిడ్జి కుదిరిపోవడం జరిగింది ఉధృతంగా వచ్చిన వరదలకు పంట పొలాలు నష్టం వాటిల్లి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను బ్రిడ్జిలు రోడ్లను కాలువలను వారు పరిశీలించారు.రైతులతో మాట్లాడి పంట దెబ్బతిన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు ఎ ఈ నీతిష్, ఆర్ ఐ రామ్ రెడ్డి శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద... నేటి నుంచే(ఆదివారం) బతుకమ్మ సంబురాలు

**ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క**
**రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలుః మంత్రి సురేఖ**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు హన్మకొండ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## ట్రాన్స్ జెండర్స్, వారి హక్కులను తెలుసుకొని ఉంటే, వేరే ఇతర వ్యక్తుల నుండి వేధింపుల నుండి రక్షించుకొనగలుగుతారు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ చైర్ పర్సన్ వి.బి. నిర్మలా గీతాంబ**




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

శనివారం జిల్లా న్యాయ సేవా సదన్ బిల్డింగ్, వరంగల్ లో జరిగిన ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. లింగమార్పిడి వ్యక్తులు ఎదుర్కొనే వేధింపుల నుండి న్యాయపరంగా రక్షణ పొందేందుకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించవచ్చునని తెలిపారు. లింగమార్పిడి వ్యక్తుల హక్కుల రక్షణ చట్టం ట్రాన్స్ జెండర్ వ్యక్తులను శారీరక, మౌఖిక, భావోద్వేగ, లైంగిక, మానసిక మరియు ఇతర వేధింపుల నుండి రక్షిస్తుంది అని తెలిపారు. ట్రాన్స్ జెండర్ లను వేధింపులకు గురి చేసిన వారికి శిక్ష విధించబడుతుంది అని తెలిపారు. ట్రాన్స్ జెండర్ లు తప్పనిసరిగా ట్రాన్స్ జెండర్ కార్డును పొందాల్సిందిగా తెలిపారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొనే ఎటువంటి న్యాయపరమైన సమస్యల నైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు పరిష్కరిస్తాయని భరోసా కల్పించారు. ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గర్లోని పోలీస్ స్టేషన్లను సంప్రదించి న్యాయం పొందాల్సిందిగా, ఒకవేళ అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయ సేవ సంస్థలను ఆశ్రయించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస.సుధీర్, సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాస్ కమ్యూనిటి నుండి లైలా, సుమారు 70 మంది ట్రాన్స్ జెండర్లు పాల్గొనడం జరిగింది.



## బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డి.సి.పి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, తదితరులు రాక**

**వేయి స్తంభాల దేవాలయం వద్ద ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు జరిగే మన బతుకమ్మ కార్నివాల్ లో పాల్గొననున్న డిప్యూటీ సీఎం, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు**




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వద్ద ఆదివారం సాయంత్రం జరగనున్న బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. వేయి స్తంభాల దేవాలయం వద్ద ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు మన బతుకమ్మ కార్నివాల్ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎం.పీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, రాష్ట్ర అధికారులు పాల్గొననున్నారు. బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

## ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ సుద్దాల ప్రవీణ్ ఆచార్య విశిష్ట సేవల గాను పురోహిత స్మార్త అవార్డుకు ఎంపిక




**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ కు చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు, బ్రహ్మశ్రీ సుద్దాల ప్రవీణ్ ఆచార్య విశిష్ట సేవలకు గాను "పురోహిత స్మార్త" అవార్డు లభించింది. విల్లుపురం (తమిళనాడు) కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ అండ్ స్పిరిట్యుయల్ ఆస్ట్రాలజర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్లోని పుష్పరాజ్ కన్వెన్షన్ హాల్లో శనివారం '6వ ఇంటర్నేషనల్ స్పిరిట్యుయల్ ఆస్ట్రాలజికల్ కాన్ఫరెన్స్, ఐకానిక్ అవార్డ్స్ తెలంగాణ - 2025' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జె. విశ్వనాథన్ చేతుల మీదుగా, పలువురు ప్రముఖ పండితుల సమక్షంలో సుద్దాల ప్రవీణ్ ఆచార్య గారిని శాలువాతో సత్కరించి "పురోహిత స్మార్త" బిరుదును అందజేశారు.

# జిల్లాలోని 107 ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ






**విద్యార్థుల్లో మానసిక దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తి కార్యక్రమం**
**టీచర్స్, పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహణ**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు గత విద్యా సంవత్సరం నుండి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 107 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు పెంచేందుకు జిల్లాస్థాయి, మండల ప్రత్యేక అధికారుల, సంబంధిత విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో అనుభవం కలిగిన విశ్రాంత అధ్యాపకులు, స్ఫూర్తి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల్లో ఎదురయ్యే సమస్యలు, పోటీ తత్వం, ఒత్తిడిలో సమయ స్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంచుకోనుటకు విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోంది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న అంశాల ఆధారంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. స్ఫూర్తి కార్యక్రమం అనంతరం జిల్లావ్యాప్తంగా 107 ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థల్లో నేడు ప్రత్యేకంగా పేరెంట్స్ నిర్వహించి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఏర్పరచడం తో పాటు విద్యార్థుల్లో బోధన పరివర్తన, వ్యక్తిత్వ వికాసం సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించి విద్యార్థుల శ్రేయస్సు దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. శనివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమాల్లో చెన్నారావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి పాఠశాలలో జిల్లా పరిషత్ సీఈవో మరియు డి.ఆర్.డి. ఓ రామిరెడ్డి పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నర్సంపేటలో పాల్గొన్నారు. శంభునిపేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డి. బి.సి.డి.ఓ పుష్పలత, పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సహకార అధికారి నీరజ, ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుకొండ లో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ సురేష్, ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్, వరంగల్ సుందరయ్య నగర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ లో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంగేమ్ మండలం మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ లో డిఎండబ్ల్యూ రమేష్, వర్ధన్నపేట మండలం ఇల్లంద జడ్పీహెచ్ఎస్ లో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, రాయపర్తి మండలంలోని కొత్తూరు జడ్పీహెచ్ఎస్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, ఆయా పాఠశాలలకు కేటాయించిన జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, ప్రాధానోపాధ్యాయులు, విశ్రాంత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లు చెల్లింపు విషయములో అధికారులు అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**



పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టింది. ఎంతో పారదర్శకంగా అమలు చేస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, బిల్లుల చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు, సందేహాలకోసం గత వారం హౌసింగ్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వి.పి గౌతమ్ , సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ ఎ.డి.జీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి సమీక్షించడం జరిగింది. కాల్ సెంటర్‌కు ఏ ఏ అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణం వాటిపై చర్యలకు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణమే కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేల డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తెయ్య తో పాటు, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్ధిదారురాలిని గ్రామ పంచాయతీ సెక్రటరీ 30 వేల రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదు వచ్చింది. ఈ విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుని పాత్ర ఉందని తేలడంతో పూర్తిస్థాయి విచారణ జరిపి 24గంటల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరువ కాని నలుగురికి వారి ఖాతాలో నిధులు జమచేసిన గ్రామ పంచాయతీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నాం. అయితే కొన్ని బ్యాంకులు లబ్దిదారుల ఖాతాలో జమచేసిన ఈ నిధులను పాత బకాయి కింద చూసుకుంటున్న తెలిసింది. అలాంటి సదరు బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని, దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండిని సూచించారు. ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించాలని. దసరా పండగలోపు చెల్లింపులు పూర్తి చేయాలని. ప్రతిగ్రామంలో ఏ.ఈలు కూడా లబ్దిదారుని వద్దకు వెళ్లి ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించాలని. లబ్దిదారుడు కూడా బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని, ఆధార్ నెంబర్ , పేరుగాని తప్పు ఉంటే గ్రామ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సరిచేసుకోవాలని. లబ్దిదారుడే స్వయంగా ఈ దిద్దుబాటు చేసుకొనేలా యాప్‌ను తయారుచేశాం అని. ఇది ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బంది పెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5991 కు కాల్ చేసి వివరాలను తెలియజేయాలని లబ్దిదారులను కోరారు. 24 గంటల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారు. కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులను తక్షణమే ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపించడంతో పాటు సచివాలయంలోని నా కార్యాలయానికి కూడా పంపాలని అధికారులకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై నా కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు ఇచ్చే పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని మంత్రి తెలిపారు.

# కొత్త వాహనాలు కొనుగోలు చేసేవారికి తెలంగాణ ప్రభుత్వం మరో షాక్

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**



రోడ్లు భద్రతా పన్ను పేరిట ప్రజలపై మరో భారం వేయనున్న ప్రభుత్వం. సంవత్సరానికి రూ. 270 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.. తెలంగాణ రాష్ట్రంలో కొత్త వాహనాలు కొనుగోలు చేసేవారిపై మరో కొత్త పన్ను విధించేందుకు సిద్ధమవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రోడ్ల భద్రత సెస్ పేరిట ద్విచక్ర వాహనంపై రూ. 2 వేలు, కార్లపై రూ.5 వేలు, ఇతర హెవీ వాహనాలపై రూ. 10 వేలు వసూలు చేయాలని నిర్ణయించిన రవాణా శాఖ. ఈ సరికొత్త సెస్ వల్ల సంవత్సరానికి రూ.270 కోట్ల ఆదాయం వస్తుందని అధికారుల అంచనా. రిజిస్ట్రేషన్ సమయంలో ఈ సెస్ వసూలు చేయాలని నిర్ణయం అసెంబ్లీలో ఆమోదం పొందిన వెంటనే అమలు చేసే ఆలోచనలో రవాణా శాఖ ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు మోదీకే తెలియాలి.

# విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

**జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి**

**అమరావతి,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు- పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్-టె-క్ సిటీ- వంటి సూపర్ స్పెషాలిటీ- సంస్థలు ఏర్పాటు- చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటు-ంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులు

**నిబద్ధతతో పనిచేయాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**





**జై భీమ్ న్యూస్ వరంగల్**


గ్రామ పరిపాలన అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో శనివారం నూతనంగా నియమించబడిన గ్రామ పరిపాలన అధికారులకు శనివారం ప్రత్యేకంగా ఒక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధ్యక్షత వహించారు. సమావేశంలో గ్రామ పరిపాలన అధికారుల కర్తవ్యాలు, విధులు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలతో సమన్వయం మరియు పారదర్శక పరిపాలన పట్ల పూర్తి అవగాహన కలిగించేలా సమగ్ర దిశానిర్దేశం చేశారు. నూతన అధికారులు నైతిక బాధ్యతతో పని చేయాలని, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సర్వేతర గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, తహశీల్దార్లు ఇక్బాల్, వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు, కొత్తగా నియమించబడిన జి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కే.ఆర్ నాగరాజు

**తెలంగాణ తల్లికి నిండు నూరేళ్ల అందాన్ని చాటే పండుగ బతుకమ్మ - ఎమ్మెల్యే నాయిని, నాగరాజు**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**





ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో శోభాయమానంగా ముగిసే ఈ తొమ్మిది రోజులు ఆడపడుచుల ఆనందాల ఉత్సవమని తెలిపారు. తల్లి గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో భాగంగా మహిళలు ఆరాటంగా పూలను సేకరించి, వాటిని అందంగా అలంకరించి బతుకమ్మను పేర్చి, పాటలతో, నృత్యాలతో సంబరాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నాయిని, నాగరాజు లు మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బతుకమ్మ పండుగను ప్రతి గృహంలో సంతోషంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోగలిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గ మహిళా సోదర సోదరీమణులకు ముందుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలో ప్రధానంగా మహిళలు బతుకమ్మ పండుగ జరుపునే ప్రాంతాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎమ్మెల్యేలు అన్నారు.

# భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

**నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ**
**ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత**

**రాయచోటి,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నిర్లక్ష్యానికి నిదర్శనం ఎంజీఎం హాస్పిటల్లో తప్పు బ్లడ్ ఎక్కించిన వైద్యులు

ఎంజీఎం మహిళ ప్రాణాపాయ స్థితి
ఫిమేల్ మెడికల్ వార్డులో ఘటన



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహాత్మా గాంధీ హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఫిమేల్ మెడికల్ వార్డులో చికిత్స పొందుతున్న లిలిజ్యోతి అనే మహిళా రోగికి 'ఓ పాజిటివ్' బదులుగా 'బి పాజిటివ్' గ్రూప్ బ్లడ్ ఎక్కించడం వల్ల ఆమె పరిస్థితి ఒక్కసారిగా విషమించింది.

**గుట్టుచప్పుడు కాకుండా..**

పేషెంట్ పరిస్థితి విషమించగానే వైద్యులు చికిత్స కొనసాగించినప్పటికీ, నిజమైన కారణాన్ని బయటపెట్టకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించారు. ఈ విషయం తెలుసుకున్న జ్యోతి బంధువులు వైద్యులను నిలదీయగా, అలాంటిది ఏమీలేదు అంటూ కొట్టిపారేశారు.

**బంధువుల ఆగ్రహంతో..**

రోగి ప్రాణాలతో ఆటలు ఆడుతున్నారా? అని జ్యోతి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన వైద్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలనిలిలి వారు డిమాండ్ చేశారు.

**ఆందోళనలో ప్రజలు...**

ఇది మొదటిసారి కాదని, ఎంజీఎం హాస్పిటల్‌లో తరచూ ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేదలు ఆధారపడే ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రాణాలతో ఆటలు ఆడితే ప్రజలు ఎక్కడికి వెళ్ళాలి? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**జ్యోతి కేసులో ప్రధాన ఆరోపణలు...**

ఓ పాజిటివ్ బదులుగా బి పాజిటివ్ బ్లడ్ ఎక్కించడం, నిజం బయటపెట్టకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించడం, బంధువుల ప్రశ్నలకు తప్పించుకోవడం, సూపరింటెండెంట్ వెంటనే స్పందించాలనే ప్రజల డిమాండ్.. ప్రజలు, బాధిత బంధువులు ఒకే సారి స్వరం వినిపిస్తున్నారు %-% నిర్లక్ష్యానికి పాల్పడిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులు మంజూరు అయ్యాయి. శనివారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎం.పీ క్యాంపు కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు 6 లక్షల 87 వేల 500 రూపాయల విలువగల చెక్కులను వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదల ఆరోగ్యాలకు సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. ఎక్కడా కూడా పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తుందని చెప్పారు. నిరుపేదలకు సాయం చేసేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎం.పీ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీ.ఎం. ఆర్.ఎఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, దిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్) :**

భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్) :**

పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది.

## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

కోర్టు భవనాలు, మౌలిక వసతులపై చర్చ



**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశీ, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

## గవర్నర్ బతుకమ్మ శుభాకాంక్షలు

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డలందరికీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుకమ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

## ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

వీసా రుసుముల పిడుగుపై ఓవైసీ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్‌ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

## యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు
కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**


యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హిరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ పల్లెల్లో సందడేసందడి**
**రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు**

**నిజామాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాతుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.




## ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

**దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు**

**విజయవాడ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

**బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

**మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్.. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు బాధపడుతున్నారు. మీా అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

## ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు

**శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య**
**రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు**
**రేవంత్‌కు కేఇషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా**

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కఉ౼ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ - టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టలతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్) :**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

## రాజమండ్రి వాసులకు శుభవార్త

**తిరుపతికి నేరుగా విమానసర్వీస్**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు- సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ-ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

**పలు విమానాలు రద్దు..కొన్ని ఆలస్యం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(జై భీమ్ న్యూస్):**

లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు- తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పవన్ ఫ్యాన్స్‌కు పండగే.. మొదలైన 'ఓజీ' అడ్వాన్స్ బుకింగ్స్!

**పవన్ కల్యాణ్ హీరోగా వస్తున్న తాజా చిత్రం 'ఓజీ'**

**ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా**

**ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం**

**సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన యాజమాన్యం**




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా సందడి మొదలైంది. సినిమా విడుదలకు ఇక కొన్ని రోజులే మిగిలి ఉండటంతో మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఈ చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ తాజాగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యం తమ అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా వెల్లడించింది. టికెట్లు కావాల్సిన అభిమానులు, ప్రేక్షకులు http:prasadz.com అనే వెబ్‌సైట్ ద్వారా తమ టికెట్లను ముందుగానే బుక్ చేసుకోవచ్చని సూచించింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే పవన్ అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహించారు. డీవీవీ ఎంటర్‌టైన‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య ఈ సినిమాను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ మూవీలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించారు. 'ఓజీ' చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# కొత్త ప్రయాణం మొదలు పెట్టిన సన్నీ లియోన్



వెండితెరపై తన గ్లామర్‌తో, ప్రత్యేక గీతాలతో ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి సన్నీ లియోన్ తన కెరీర్‌లో ఓ కొత్త అడుగు వేశారు. కేవలం నటిగానే కాకుండా ఇప్పుడు నిర్మాతగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఓ వెబ్ సిరీస్‌కు ఆమె నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని సన్నీ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ గురించి సన్నీ లియోన్ మాట్లాడుతూ, "ఇది నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సిరీస్. స్క్రిప్ట్ వినగానే ఎంతో స్ఫూర్తి పొంది, వెంటనే ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావాలని నిర్ణయించుకున్నాను. ఇలాంటి ఒక మంచి కథతో నిర్మాతగా నా ప్రయాణం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన కెరీర్‌లో ఇది ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వెబ్ సిరీస్‌ను కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నత ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. కథలోని భావోద్వేగాలను సహజంగా పండించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. గ్లామర్ పాత్రలకు కేరాఫ్‌గా నిలిచిన సన్నీ లియోన్, ఇలాంటి ఒక స్ఫూర్తిదాయక కథతో నిర్మాతగా మారడంపై బాలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, నిర్మాతగా ఎంతవరకు విజయవంతం అవుతుందోనని అభిమానులు, సినీ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

# దీపికా పదుకొణే తాజా పోస్ట్.. 'కల్కి 2' గురించేనా?



పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే తప్పుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిర్మాణ సంస్థ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించిన నేపథ్యంలో, దీపిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ ఈ చర్చను మరింత వేడెక్కిస్తోంది. తన నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని ఆమె పరోక్షంగా వెల్లడించినట్లు నెటిజన్లు భావిస్తున్నారు. ప్రస్తుతం షారుక్ ఖాన్‌తో కలిసి 'కింగ్' చిత్రంలో నటిస్తున్న దీపిక, 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా సమయంలో ఆయన తనకు నేర్పిన ఒక ముఖ్యమైన పాఠాన్ని గుర్తు చేసుకున్నారు. "మనం ఎవరితో కలిసి పనిచేస్తున్నామనే దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది" అని షారుక్ చెప్పిన మాటను ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ మాటను తాను బలంగా నమ్ముతానని, అప్పటి నుంచి తీసుకునే ప్రతీ నిర్ణయం ఆ పాఠం ప్రకారమే ఉంటుందని దీపిక తన పోస్టులో స్పష్టం చేశారు. 'కల్కి 2' నుంచి తప్పుకున్న సమయంలోనే ఆమె ఈ పోస్ట్ పెట్టడంతో, తన నిర్ణయాన్ని పరోక్షంగా సమర్థించుకుంటున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. తన కెరీర్ నిర్ణయాలు పూర్తిగా వ్యక్తిగత అభిరుచులు, వృత్తిపరమైన అంశాల ఆధారంగానే ఉంటాయని ఆమె చెప్పకనే చెప్పినట్లు నెటిజన్లు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, ఈ వివాదంపై చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా పరోక్షంగా స్పందించారు. "జరిగిపోయిన దాన్ని ఎవరూ మార్చలేరు, కానీ ఆ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో, సోషల్ మీడియాలో కొందరు అభిమానులు కల్కిలోని దీపిక లుక్‌కు ఆలియా భట్, రష్మిక, సమంత వంటి హీరోయిన్ల ముఖాలను ఏఐ (%ూ×%) టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి పోస్టులు పెడుతుండటం గమనార్హం. మొత్తం మీద, దీపికా పోస్ట్ 'కల్కి 2' సీక్వెల్ చుట్టూ కొత్త చర్చకు దారితీసింది.

# గీత... పవన్ కల్యాణ్ 'ఓజీ'లో శ్రియా రెడ్డి పవర్ ఫుల్ లుక్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా ఈ సినిమా నుంచి నటి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో శ్రియా రెడ్డి 'గీత' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆమె చీరకట్టులో కనిపిస్తూనే, తీవ్రమైన కోపంతో తుపాకి ఎక్కుపెట్టి కనిపించారు. ఈ ఇంటెన్స్ లుక్ సినిమాలోని ఆమె పాత్ర ఎంత శక్తివంతంగా ఉండబోతుందో తెలియజేస్తోంది. అయితే, గీత అంత ఆగ్రహంతో ఎవరిపై గన్ గురిపెట్టిందనే విషయంపై ప్రేక్షకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే మరో ఐదు రోజులు ఆగాల్సిందేనని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్‌కు పరిచయం అవుతుండగా, ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన అర్జున్ దాస్ బాక్సింగ్ పోస్టర్‌కు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రకాశ్ రాజ్, శామ్ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. 'ఓజీ' సెప్టెంబర్ 25న తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

